



DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, డిసెంబర్ 21, 2025

# భద్రాద్రిలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభం



- మత్స్యావతారంలో మెరిసిన భద్రాద్రి రామయ్య
- కన్నుల పండుగగా ముస్తాబైన దక్షిణ అయోధ్య
- భక్తులతో పులకించిన భద్రాద్రి
- వైదిక సిబ్బందికి దీక్షా వస్త్రాల అందజేత
- పల్లకీ సేవలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- నేడు కూర్మావతరంలో రామయ్య



2 లో

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భూలోక వైకుంఠంగా ప్రసిద్ధిగాంచిన ఈ పుణ్యక్షేత్రం భక్తజన సంద్రంతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభతో కన్నుల పండుగగా మారింది. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలవరులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులకు మత్స్యావతార అలంకరణ చేసి నిత్యకల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, విశేష అర్చనలు ఘనంగా నిర్వహించారు.

- భద్రాచలం, (డిడి9 వార్త)



## అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

- భద్రాచలంలో పోలీసుల భారీ 'కమ్యూనిటీ కనెక్ట్'
- 300 ఇళ్లలో ముమ్మర సోదాలు.. 72 వాహనాలు సీజ్
- అక్రమ మద్యం స్వాధీనం..
- నిందితులపై కేసులు నమోదు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

9 లో

## అక్షరం వైపు గిరిబిడ్డల అడుగులు

- విద్యా ప్రగతికి 'రాహుల్' బాట
- ప్రాథమిక విద్యపై ఐటీడీఏ పీవో ప్రత్యేక ఫోకస్

3 లో




ప్రాణాల రక్షణపై ధరలు
## బాధలపై కమీషన్లు!

- అంబులెన్స్‌ల రూటే సప 'రేటు'
- సేవల పేరుతో అమానుష వ్యాపారం
- రోగులతో వ్యాపారం

4 లో

## కిలా(లే)డీలు!

- బంగారు దుకాణంలో చోరీ
- రూ. రెండున్నర లక్షల విలువైన వెండి నగలు అపహరించిన మహిళలు

వివరాలు 8లో..

## రెక్కాడితేనే డొక్కనిండేది



- మెతుకు మింగని ఈ మేదరి బతుకులు
- ఈ సర్కారు వచ్చినా బతుకు లు సక్కబడవు
- గుడిసెల్లోనే గెడ్డిదీపాలకింద కాలం వెళ్లదీత..
- బుట్టలు, శాటలు, గంపలు అల్లి అమ్మితేనే బువ్వ..


12 లో

రెక్కాడితేనె డొక్కనిండినట్టుంది,అన్నట్లుగా మా మేదరి బతుకులు ఉన్నాయంటున్నారు ములుగుజిల్లాలోని పలుమండలాల్లో ని గ్రామాల్లో మేదరి కులస్థులు నివశిస్తున్నారు, తాడ్వాయి మండలం ఐలాపురం లో ఓ మేదరి కుటుంబం ఎన్నో శతాబ్దాలుగా గుడిసె వేసుకుని ఉంటుంన్నారు, తండ్రి తల్లి ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉంటున్నారు సమీపంలోని అడవిలో ఉన్నటువంటి వెదురు (కంకవణం) తెచ్చిదానిని కత్తులతో చిన్న,చిన్న ముక్కలుగా చీల్చి వాటిని గంపలు, బుట్టలు, శాటలు ఇండ్లలో ఉపయేగ పడెవస్తువులను తయరుచేసి గ్రామాలలో విక్రయించుతారు. ఆడబ్బులతొ ఇంట్లోకి కావలసిన నిత్యవసర సరుకులు తీసుకెల్లి పూటగడుపుకుని పొట్ట పోసుకుని జీవిస్తున్నారు

- ఏటూరునాగారం క్రైం, డిడి9 వార్త




# భద్రాద్రిలో ముక్కోటి ఏకాదశి







# అధ్యయనోత్సవాలు ప్రారంభం

- మత్స్యావతారంలో మెరిసిన భద్రాద్రి రామయ్య
- కన్నుల పండుగగా ముస్తాబైన దక్షిణ అయోధ్య
- భక్తులతో పులకించిన భద్రాద్రి
- వైదిక సిబ్బందికి దీక్షా వస్త్రాల అందజేత
- పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- నేడు కూర్మావతరంలో రామయ్య

**భద్రాచలం, డిసెంబర్ 20 (డిడి9 వార్త):** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భూలోక వైకుంఠంగా ప్రసిద్ధిగాంచిన ఈ పుణ్యక్షేత్రం భక్తజన సంద్రంతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభతో కన్నుల పండుగగా మారింది. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలవరులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులకు మత్స్యావతార అలంకరణ చేసి నిత్యకల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, విశేష అర్చనలు ఘనంగా నిర్వహించారు.

### సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ

మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను దేవస్థానం ఈవో దామోదర్ రావు ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ భక్తులను అలరించేలా విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని అమృత వర్షిణి మ్యూజిక్ అకాడమీ చిన్నారులు ఆదిత్య, ఉదయశ్రీ, అధ్యయనశ్రీలు తమ మధుర గాత్రంతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఆచార్యుడు ఆలపించిన భక్తిగీతాలకు చిన్నారులు వంతపాడుతూ అద్భుత ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమానికి ముందు అకాడమీ సభ్యులు అర్ధనారీశ్వర స్వామి ఆలయం నుంచి మిథిలా స్టేడియం వరకు భక్తి సంకీర్తనలతో ఊరేగింపుగా తరలివచ్చారు.

### తిరువీధి సేవలో ఎమ్మెల్యే పాల్గొనడం

సాయంత్రం జరిగిన తొలి రోజు తిరువీధి సేవలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని స్వామివారి పల్లకిని మోశారు. రామాలయం నుంచి రాజవీధి, తాతగుడి సెంటర్ మీదుగా గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకున్న ఊరేగింపు భక్తులతో కిటకిటలాడింది.

### వైదిక సిబ్బందికి దీక్షా వస్త్రాల అందజేత

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో పాల్గొనే వైదిక సిబ్బందికి దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా దీక్షా వస్త్రాలు అందజేశారు. అనంతరం భాజభజంత్రీలు, భక్తమండళ్ల కోలాటాల నడుమ స్వామివారిని ఊరేగింపుగా మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్దకు తీసుకువచ్చారు.





# తొలిరోజు మత్స్యావతారం

## మత్స్యావతారంలో మెరిసిన రామయ్య

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అత్యంత అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి ప్రయుక్త దశావతార అలంకారాల్లో భాగంగా, తొలిరోజు స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమోగింది. శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాల్లో మొట్టమొదటిది ఇది. జ్ఞాననిధులైన బ్రహ్మ నుంచి అపహరించి సముద్రంలో దాగి ఉన్న సోమకాసురిని సంహరించడానికి మత్స్యావతారం ధరించి, వేదాలను ఉద్ధరించాడి ఓ గాథ. రెండోది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్తరుషలను, సృష్టికి అవన రమైన విత్తనాలను, ఔషదాలను రక్షిస్తాడు. ఈ అవ తారాన్ని పూజిస్తే కేతు గ్రహ బాధలు తొలగుతాయని ప్రతీతి.

### నేడు కూర్మావతారంలో దర్శనం

అధ్యయనోత్సవాల్లో భాగంగా ఈ నెల 29 వరకు పగల్‌పత్తు ఉత్సవాలు, 30 నుంచి రాపత్తు ఉత్సవాలు నిర్వహించనున్నారు. స్వామివారు దశావతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. నేడు స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మొత్తంగా భద్రాద్రి క్షేత్రం శ్రీరామ నామస్మరణతో మారుమోగుతూ ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లుతోంది.



# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే జి రామ్ జి బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

- బిల్లుప్రతులు దగ్ధం చేసి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన




**భద్రాచలం, డిసెంబర్ 20 (డిడి9 వార్త)**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జి రామ్ జి ఉపాధి బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా బిల్లుప్రతులను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ

గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, పేదలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో జి రామ్ జి ఉపాధి బిల్లును తీసుకురావడం దేశంలోని కోట్లాదిమంది పేదలకు తీవ్ర అన్యాయమని విమర్శించారు. పాత చట్టంలో పేరును మాత్రమే మార్చి ఇది మెరుగైన బిల్లు అంటూ, 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ఎన్‌డీఏ ప్రభుత్వం చెబుతున్న వాదన ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశాన్ని ఈ బిల్లు దూరం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జి రామ్ జి బిల్లులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాలన్న నిబంధన ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. దీని వల్ల కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉపాధి కల్పన జరిగే ప్రమాదం ఉందని అన్నారు. పని ప్రదేశాల్లో యంత్రాల వినియోగంపై ఉన్న నిషేధాన్ని తొలగించడం ద్వారా కాంట్రాక్టర్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. 2004లో యూపీఏ ప్రభుత్వంపై వామపక్ష పార్టీల ఒత్తిడి ఫలితంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తక్షణమే జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకుని, పాత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్‌బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి. సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్. నాగరాజు, యు. జ్యోతి, అజయ్‌కుమార్, కుంజ శ్రీనివాస్, ఎస్. ఉపేంద్ర, కోరాడ శ్రీనివాస్, ఏ. రత్నం, చుక్కా మాధవరావు, కొలగాని రమేష్, రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్. నారాయణ, శాఖ కార్యదర్శి దుర్గారావు, సీత, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు..

- మున్సిపాలిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు.డిసెంబర్ 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు,పారిశుధ్యం,త్రాగునీటి సరఫరా,రహదారులు మరియు వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ అధికారులతో శనివారం నాడు తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి, వేగంగా పరిష్కరించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్ణీత గడువు లోపల పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన బాధ్యతాయుత పాలన అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ లు,కాలువల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా చర్చించి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు వేగంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ లో పారదర్శకత పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# అక్షరం వైపు గిరిబిడ్డల అడుగులు..

- విద్యా ప్రగతికి 'రాహుల్' బాట
- ప్రాథమిక విద్యపై ఐటీడీఏ పీవో ప్రత్యేక ఫోకస్
- నాడు శిథిలావస్థ.. నేడు నూతన భవనాలు
- ఐటీడీఏ నిధులతో బడులకు మహర్దశ
- మారుమూల పల్లెల్లో మారుతున్న విద్యా ముఖచిత్రం




**భద్రాచలం డిసెంబర్ 20 డిడి9 వార్త**

మారుమూల గిరి పల్లెల్లో గిరి బిడ్డలు అక్షరం వైపు అడుగులు వేస్తున్నారు. పునాదులు బలమైతేనే ఫలితాలు సుసంపన్నం అన్నది ఐటీడీఏ పీవో రాహుల్ దూరాలోచన. అందుకేనేమో కాబోలు ప్రాథమిక విద్యపై పిఓ ఫోకస్ పెట్టారు. బడి బాగుంటేనే బుడతలు బడికి వస్తారని వాటి బాగు కోసం పిఓ పూనుకున్నారు. భవన నిర్మాణాల కోసం ఐటీడీఏ నిధులను వెచ్చించారు. ఇంకేముంది మారుమూల గిరి పల్లెల్లో కూడా గిరి బిడ్డలు బడిబాట పడుతున్నారు. పిఓ దూరదృష్టి విద్యా ప్రగతికి బీజం వేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**ప్రాథమిక విద్యపై పిఓ రాహుల్ ఫోకస్**

భద్రాచలం ఐటిడిఏ పిఓగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రాహుల్ ఐఏఎస్ విద్యపై ప్రధాన దృష్టి సారిస్తూ వస్తున్న విషయం విధితమే. ఉద్దీపకం తదితర పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చి సులువుగా గిరి బిడ్డలకు చదువు నేర్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రాథమిక విద్యా పునాదులపై బలమైన విద్యా విధానాలను అమలు చేశారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాల్లో విద్యా ప్రగతికి పిఓ రాహుల్ తీసుకున్న చర్యలు అనేకం. నిత్యం విద్యాసంస్థలను పర్యవేక్షణ చేయడమే కాకుండా గిరిజన విద్యాలయాల్లో ఆలనా పాలనా సక్రమంగా జరిగేలా చూసి విద్యా వ్యవస్థను పటిష్ట పరిచారు. మరోవైపు కెరియర్ గైడెన్స్ ద్వారా పిల్లలకు విద్యా విధానం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ముందస్తు సమాచారం అందజేసి వారి భవిష్యత్తుపై ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేశారు. ప్రాథమిక విద్యపై ఓవైపు ప్రత్యేక ఫోకస్ పెడుతూ..మరోవైపు విద్యా వ్యవస్థల సౌకర్యాల మెరుగుదలకు కృషి చేశారు. బడి భవన నిర్మాణాలపై కూడా దృష్టి సారించారు. ఇందుకోసం ఐటీడీఏ నిధులను వెచ్చించారు. నూతన భవన నిర్మాణాలు, భవన మరమ్మతులకు పెద్దపీట వేశారు

**ఐటీడీఏ నిధులతో భవన నిర్మాణాలు**

భద్రాచలం ఐటిడిఏ పరిధిలో మారుమూల గిరిజన పల్లెల్లో బడి నిర్మాణాల కోసం అవసరమైన భవనాలు, భవన మరమ్మతులకు పిఓ రాహుల్ పూనుకున్నారు. జిపిఎస్ పాఠశాలల్లో భవన నిర్మాణాలను ఇప్పటికే పూర్తి చేశారు. చర్ల మండలం చింతగుప్ప గ్రామంలో జిపిఎస్ పాఠశాల నిర్మాణానికి రూ.14 లక్షలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేశారు. అశ్వరావుపేట మండలం కొండతోగు గ్రామంలో రూ. 1లక్షతో బడి భవనాలకు మరమ్మతులు చేయించారు. పినపాక మండలం రామాంజనేయపురంలో రూ.4

9 లక్షలతో బడి భవన నిర్మాణం గావించారు. దుమ్ముగూడెం మండలం పాత నారాయణపేట గ్రామంలో రూ.4.50 లక్షల వ్యయంతో బడి భవన నిర్మాణం పూర్తి చేయించారు. ఓవైపు నూతనబడి భవనాలు, మరోవైపు మరమ్మతులు చేపించటంతో ఆయా పాఠశాలలు అభివృద్ధికి నోచుకున్నాయి. సమస్యలు తొలగిపోయాయి. దీంతో గిరి బిడ్డలు బడివైపు పరుగులెడుతున్నారు. పిఓ దూర దృష్టిపై స్థానిక పిల్లల తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.





# ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఫోటోగ్రఫీ కళామతల్లి ఒడిలో 50 ఏళ్లు పూర్తిచేసుకుని, కాళోజి కళాక్షేత్రంలో స్వర్ణకాంతులు విరజిమ్ముతు సంఘం అభివృద్ధికి సహకరించిన మాకు చిరు సత్కార మహోత్సవ కార్యక్రమం మమ్మల్ని ఎంతో ఆనందింపజేసింది. ఫోటోగ్రఫీ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ గారి చేతుల మీదుగా సత్కరించారు.



# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ సంఘం సీనియర్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ములుగు: కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్.జిల్లా అధ్యక్షులు గుండె బోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంఘం ఆఫీసులో సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా నరసయ్య గౌడ్ రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతన ప్రజాప్రతినిధులు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉద్యమాలకు బాసటగా నిలవాలని అన్నారు. జిల్లాలో ఒక సర్పంచ్ ఐదు ఉపసర్పంచ్ లు 8 వార్డ్ మెంబర్లు గెలవడం జరిగిందని అన్నారు.. ఇంచర్ల సర్పంచ్ ముస్నేపల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను సంఘ ఆధ్వర్యంలో సన్మానం చేయడం ఒక కల్లుగీత కార్మిక సంఘానికి దక్కుతుందని అన్నారు. 68 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా కల్లుగీ తకార్మికుల సమస్యల మీద ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు తాడూరి సంపత్ కుమార్ గౌడ్.(పేరూరు) పాలకుర్తి మౌనిక గౌడ్ (లక్ష్మి పురం)

పాలకుర్తి బాబు గౌడ్ (కాటాపూర్)

బండి రాజశేఖర్ గౌడ్ (దుంపిల్లా గూడెం )వార్డు మెంబెర్స్ అంతటి రాము గౌడ్ బుర్ర సోమయ్య గౌడ్ గుండెబోయిన రజిత గౌడ్ మార్క రాజు గౌడ్.బుర్ర మహేష్ గౌడ్ పొన్నం రాము గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు సత్య నారాయణ గౌడ్ పులి రమేష్గౌడ్ కారుపోతుల సత్యం గౌడ్

లోడే శ్రీనివాస్ గౌడ్ రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ కాసగానిస్వామి గౌడ్ గునిగంటి శోభన్ గౌడ్ చౌగాని

స్వప్న గౌడ్ మాజీ ఎంపీటీసీ పులి నరసయ్య గౌడ్ పులి ప్రకాష్ గౌడ్ తో పాటు 40 మంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

**చిట్యాల డిసెంబర్ 20**
**( డిడి 9వార్త )**

చిట్యాల ఉన్నత పాఠశాలలోఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, మండల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రామ్ నారాయణ ఆధ్వర్యంలో గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. .చిట్యాల ఉన్నత పాఠశాల ఆవరణలో, శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలలో భాగంగా మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఇందులో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ప్రథమ స్థానంలో K సంజన, ద్వితీయ స్థానంలో K. తేజ కుమార్ తృతీయ స్థానంలో J సౌమిత్ వచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్, లక్ష్మీపతి, కోటేష్, మమత, రాజమౌళి లో పాల్గొన్నారు




# ప్రాణాల రక్షణపై ధరలు..బాధలపై కమీషన్లు!

- **అంబులెన్స్ ల రూటే సప'రేటు'**
- **సేవల పేరుతో అమానుష వ్యాపారం.**
- **రోగులతో వ్యాపారం.**

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 21:**




అత్యవసర సమయంలో అంబులెన్స్ అనేది ఒక ఆశ.కానీ అదే అంబులెన్స్ కొన్ని చోట్ల భయానికి, బాధకు, ఆర్థిక దోపిడీకి ప్రతీకగా మారుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రోడ్డు ప్రమాదం, అకస్మాత్తు అస్వస్థత లాంటి సమయాల్లో కుటుంబ సభ్యులు కోరుకునేది ప్రాణం నిలబడాలని మాత్రమే. అలాంటి సమయంలో అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది అంబులెన్స్ డ్రైవర్లు ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారనేది ప్రజల వాదన. తమకు ఇష్టం వచ్చినట్టు ధరలను నిర్ణయించి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా తమకు ఒప్పందమున్న ఆసుపత్రులకే ప్రజలను తీసుకెళ్తూ కమీషన్ల రూపేనా ఆసుపత్రుల దగ్గర వసూలు చేస్తున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. ఇలాంటి ఘటనలు.. సందర్భాలు మానవత్వాన్నే ప్రశ్నిస్తున్నాయి.

**సేవా? వ్యాపారామా? సందేహంగా మారిన అంబులెన్స్ వ్యవస్థ**

ప్రజల్లో వినిపిస్తున్న అనుభవాలు, ఫిర్యాదుల ప్రకారం కొన్ని ప్రాంతాల్లో కొంతమంది అంబులెన్స్ డ్రైవర్లు, మధ్యవర్తులు, ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగే ఏజెంట్లు కలిసి ఒక వ్యవస్థీకృత నెట్ వర్క్‌లా పనిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దగ్గరలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా, దాన్ని పక్కనపెట్టి ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రులకే తరలిస్తూ.. ప్రతి పేషెంట్ పై ఆసుపత్రుల నుంచి కమీషన్ల లావాదేవీలు, తక్కువ దూర ప్రయాణానికే వేల రూపాయల వసూలు ఇవన్నీ ఇప్పుడు ఒక్కొక్కరి కథలు కాకుండా..ఎంతోమంది ప్రజల అనుభవాలుగా బయటపడుతున్నాయి.

బాధలో ఉన్నవారి జేబులపైనే దోపిడీ?

అత్యవసర సమయంలో బాధిత కుటుంబానికి ప్రశ్నించే శక్తి ఉండదు. అందుకే అడిగినంత చెల్లించాల్సి వస్తుంది. అప్పులు చేయాల్సి వస్తుంది. ఆసుపత్రి చేరేలోపే ఆర్థికంగా కుంగిపోతున్నారు. మరణించిన పేషెంట్ శరీరాన్ని

గ్రామానికి లేదా స్వస్థలానికి తరలించాలన్నా అసలు ఛార్జీలకు రెట్టింపు, మూడింతలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతున్నాయి.

వ్యక్తులు కాదు... వ్యవస్థ వైఫల్యమే అసలు సమస్య

ఇది అందరు అంబులెన్స్ డ్రైవర్లపై ఆరోపణ కాదు. చాలామంది నిజంగా ప్రాణాలను కాపాడే సేవ చేస్తున్నారు. కానీ

అంబులెన్స్ ఛార్జీలపై స్పష్టమైన నియంత్రణ లేకపోవడం, కమీషన్ వ్యవస్థపై పర్యవేక్షణ బలహీనంగా ఉండడం, ఫిర్యాదుల పై తక్షణ చర్యలు లేకపోవడం ఈ లోపాలే

కొన్ని చోట్ల సేవను వ్యాపారంగా మార్చే పరిస్థితికి దారి తీస్తున్నాయని ప్రజల అభిప్రాయం.

**108 సేవ ఉన్నా... ఎందుకు ఈ పరిస్థితి?**

ప్రభుత్వం అందిస్తున్న 108 అంబులెన్స్ సేవ పూర్తిగా ఉచితం, అత్యవసరానికి ఉద్దేశించినదే. కానీ అవగాహన లోపంతో అందుబాటులో లేకపోవడం, సమయానికి చేరకపోవడం వంటి కారణాలతో ప్రైవేట్ అంబులెన్స్‌లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితినే కొంతమంది తమ లాభాలకు మలుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అంబులెన్స్ ఛార్జీలను జిల్లావారీగా ఖరారు చేయాలని,

ప్రతి అంబులెన్స్‌లో ధరల పట్టిక తప్పనిసరి చేయాలని,

కమీషన్ లావాదేవీలపై కఠిన నిఘా పెట్టాలని, బలవంతపు వసూళ్లకు పాల్పడితే లైసెన్స్ రద్దు వరకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే

అంబులెన్స్ అంటే సేవ మాత్రమే.. వ్యాపారం కాదు.

# చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యాల్ల హరీష్ రెడ్డి

**డిడి9వార్త /పెద్దపల్లి డిసెంబర్ 21:**

చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా.

కాలుష్య కోరల నుండి నగరాన్ని కాపాడుకుందాం వ్యాల్ల హరీష్ రెడ్డి.



పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని చిరు వ్యాపారుల సమావేశం స్వాగత్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులుగా ఎస్ కె మొయిన్ ఉద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి ఇస్మాయిల్ బాబా, ముఖ్య సలహాదారులుగా ఎండి జాహీద్ పాషా, ప్రధాన కార్యదర్శి ఎస్.కె కిసాన్ సింగ్, కోశాధికారి ఎండి ముజాహిద్, సలహాదారులు బరువు వంశీకృష్ణ సంయుక్త కార్యదర్శి తిరుపతి కార్యవర్గ సభ్యులు నాయిమ్, అంకుష్,తాళ్లపల్లి సమ్మయ్య, సందీప్,ఎస్ డి ఇమామ్, ఎండి సాహిత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు హరీష్‌రెడ్డి మాట్లాడుతూ కార్మిక క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా నిలుస్తానని, మీకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా నేను గాని వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కోరల్లో ఉందని కాలుష్య కోరల నుండి బయటపడేందుకు సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నేను చేసే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రస్తుత పాలకుల దౌర్జన్యాలకు, కూల్చివేతలకు, నిర్వార్య మైన వ్యాపారాలను తిరిగి నిర్మించేందుకు ప్రతి ఒక్కరు తనతో కలిసి రావాలని కోరారు. ఒకప్పుడు ఈ ప్రాంతం ఎంతో పేరు గాంచిందని ఇప్పుడు మాఫియాకు అడ్డగా మారిందని ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు, నూతన కలుషితం లేని ఉపాధి అవకాశాలు గల ఐటి, గ్రీన్ ప్రాజెక్టు లు వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు, యువత అనారోగ్య బారిన పడి చిన్న వయసులోనే మృత్యువత పడుతున్నారని దీని నుండి బయట పడేందుకు ప్రజాపాలన పేరుతో ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్న పాలకులను తరిమికొట్టేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్లాస్టిక్ సామాన్లు అమ్మే ఎండి బషీర్ తల్లి జాన్ బి బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి వ్యాల్ల హరీష్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్ పాషా, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, కో ఆప్షన్ నెంబర్ తస్లీమా భాను, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ మహిళా ఉద్యమకారుని పరుష స్వాతి, యువజన విభాగం అధికార ప్రతినిధి బూర్గు వంశీకృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి,మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్, బొట్లపోచం, శ్రీహరి, నడిపల్లి సాయి, ఎండి అత్తరుద్దీన్, రహమాన్, గొర్రె నర్సింగ్, యువరాజు నేత,ఉదయ్, శ్రీనివాసరావు, మోబిన్, కొండ సురేష్, పో యిల రవి, అనిల్, కడచర్ల శ్రీధర్, బండిరాజు, షరీఫ్, అంజయ్య,చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# వీబి జి రామ్ జి బిల్లు - 2025 ను రద్దు చేయాలి

- **ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరు తో పునరుద్దరణ చేసి కొనసాగించాలి.**
- **CPM ములుగు మండల కార్యదర్శి MD.గఫుర్ పాషా డిమాండ్.**




**డీ డీ 9 వార్త, ములుగు, బ్యూరో :**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ బిల్లు, 2025 ను రద్దు చేయాలని సిపిఎం ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ములుగు మండల కార్యదర్శి గఫుర్ పాషా మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపాధి కల్పనకోసం కమ్యూనిస్టు పార్టీలు తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేసి దాని స్థానంలో తీసుకువచ్చిన జి రామ్ జి బిల్లు ప్రభుత్వం రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంలో చేసిన మార్పుల వల్ల కార్మికులు ఉపాధి హామీ కూలీలు చట్టబద్ధమైన హక్కులు కోల్పోతారని అన్నారు. ఈ బిల్లులో పని డిమాండ్‌కు తగినట్లుగా నిధులను కేటాయించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుంది అన్నారు. అలాగే పని చేయాలని నిర్ణయించడం చేసిన పనులకు బడ్జెట్ విడుదల చేయడం లాంటి పూర్తి నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకోవడం అలాగే పని కావాలని కోరడం చేసిన పనికి కూలి పెంచాలని హక్కులు కూలీలకు లేకుండా నియంత్రించడం వల్ల అనేక మంది గ్రామీణ ఉపాధి కార్మికులకు నష్టం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ పనులు ఉధృతంగా వున్న సమయంలో 60 రోజుల వరకు ఉపాధిని సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వాలను అనుమతిస్తున్న నిబంధన వల్ల అత్యంత అవసరమైన కాలంలో గ్రామీణ కుటుంబాలకు పనులను నిరాకరిస్తూ, వారు భూస్వాములపై ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది అన్నారు. పని ప్రదేశాల్లో డిజిటల్ హాజరును తప్పనిసరి చేయడం సరికాదని అన్నారు. వేతనాల చెల్లింపుల కోసం బడ్జెట్లో కేంద్ర రాష్ట్రాల రాష్ట్రాలతో 60:40 నిష్పత్తిలో పంచుకోవాలన్న ఏర్పాటును తీసుకురావడం ద్వారా ఈ బిల్లు కేంద్రం బాధ్యతను తగ్గిస్తోంది అన్నారు. పైగా ఈ పథకానికి ఎంఎన్ఆర్ఇజిఎగా వున్న పేరును జి ఆర్ఎఎం జి (జి రామ్ జి)గా మార్చాలన్న నీచపు ఆలోచన వెనుక బిజెపిఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ధోరణి ప్రతిబింబిస్తోంది. గ్రామీణ పేద మధ్యతరగతి కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న చట్టాన్ని నెమ్మదిగా చిన్న చిన్న మార్పులతో సవరణలు చేస్తూ బాధ్యతల నుండి తగ్గుతూ పూర్తిగా చట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు దీనివల్ల అనేకమంది కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు ఈ నేపథ్యంలో విబిజిఆర్ఎఎంజి బిల్లును తక్షణమే రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో సిపిఎం ములుగు జిల్లా కమిటీ సభ్యులు రత్నం. ప్రవీణ్ ములుగు మండల కమిటీ సభ్యులు కొర్ర రాజు, గుండెబోయిన రవిగౌడ్, కలువల రవీందర్, కొడిపాక చంటి, కదురు వీరాస్వామి, వేణు, సుధాకర్, లింగన్న, సురేష్ తదితరులు 10 మంది పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన హేమాచల క్షేత్రం

**మంగపేట, డిసెంబర్ 20డీడీ వార్త**
ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం శనివారం సందర్భంగా భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసి క్రమబద్ధమైన దర్శనాలు కల్పించారు. శనివారం కావడంతో పాటు హేమాచల క్షేత్రానికి ఉన్న ప్రత్యేక మహిమ కారణంగా భక్తుల సంఖ్య మరింతగా పెరిగినట్లు ఆలయ సిబ్బంది వెల్లడించారు

## రోజు రోజు కు పెరుగుతున్న కూరగాయల విస్తీర్ణం: మరియన్న

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 20:**
శనివారం డోర్నకల్ మండలంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న పలు ప్రాంతాల్లో సందర్శించి, పలు సాంకేతిక సూచనలు తెలిపారు.ఈ యాసంగి సీజన్లో అన్ని రకాల ఆయిల్ పామ్ తోటల్లో, పండ్ల తోటల్లో అంతర పంటలుగా సాగు చేస్తున్నారు. టమాట, వంగ, పచ్చి మిరప,బెండ, బీర, సొర, కాకర, గోరు చిక్కుడు, చిక్కుడు, మునగ, అన్ని రకాల ఆకు కూరలు, మొదలైన వాటిని రెండు వేల ఎకరాల పై చిలుకు లో సాగుచేస్తున్నారు. రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు అయిన పందిరి, ట్రెల్లిస్, ఎత్తు మడులు, మల్చింగ్, సేంద్రియ ఎరువులు, వేప నూనె, ఫర్టిగేషన్ మొదలైన వాటిని అనుసరించాలని, అలాగే క్యారెట్, బీట్ రూట్, చేమ, కంద, సాగు చేయాలని తెలిపినారు. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ తరుపున పలు కూరగాయల నారు మొక్కల రాయితీలు, పందిరి రాయితీలు రైతులు సద్వినియోగం చేసుకొని మార్కెట్ డిమాండ్ ఉన్న కూరగాయలు, మునగ వంటి పలు రకాల పంటలు సాగు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.





## టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు


**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
టి ఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో ఈరోజు టిఎన్జీవోస్ భవన్ ములుగులో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ మతస్థులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పవిత్రంగా భావిస్తూ ప్రేమ శాంతి సంతోషాలను పంచుకోవడానికి జరుపుకునే వేడుక ఈ క్రిస్మస్ అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ భవన్లో క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంబి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కే.సరిత, ప్రదీప్ గడ్డం రమాదేవి, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, పంచాయతీ సెక్రెటరీల ఫోరం జిల్లా అధ్యక్షులు పిట్టల రవి మరియు క్రైస్తవ ఉద్యోగులు యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎడి పై చర్య తీసుకోవాలి

**మంథని, డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**
తనకు రావాల్సిన చెక్కును ఇతరులకు ఇచ్చి డ్రా చేసుకునేలా సహకరించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన మంథని వ్యవసాయ శాఖ ఏడిఏ అంజనీ మిశ్రా పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రముఖ కాంట్రాక్టర్ బెల్లంకొండ రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మండలం గద్దలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు చేపట్టి బిల్లు కోసం గద్దలపల్లి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఏడిఏ ను సంప్రదించగా బిల్లు మంజూరు చేసి తన పేరుపై చెక్కు ఇవ్వకుండా వేరే వారి పేరుపై రాసి నిధులు డ్రా చేసుకునే విధంగా సహకరించినట్లు ఆయన ఆరోపించారు. తేదీ 21 ఆగస్టు 2025 రోజున చెక్ నెంబర్ 732263 రూ. 1, 05,484/ చెక్కును ఇతరులు డ్రా చేసుకునే విధంగా సహకరించారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి ఏడీఏ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**ఏడిఏ అంజనీ మిశ్రా వివరణ**
ఆ చెల్లింపు లో ఎలాంటి అవకతవకలు లేవని గద్దలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఈజిఎస్ పనికి సంబంధించిన బిల్లుల చెల్లింపులో ఎలాంటి అవకతవకలు జరగలేదని వ్యవసాయ శాఖ ఏడిఏ, గద్దలపల్లి స్పెషల్ ఆఫీసర్ అంజనేయ మిశ్రా వివరణ ఇచ్చారు. ఇద్దరు కాంట్రాక్టర్ల మధ్య జరిగిన పంపకాల్లో వచ్చిన తేడాలతో నన్ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆ చెక్కు ద్వారా ఆ పని చేసిన వాళ్ళకే చెల్లింపు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్ ఆరెంద లో ఘనంగా న్యూట్రిషన్ ఫుడ్ పోషణ ఆహారోత్సవ కార్యక్రమం




**మంథని డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**

మంథని మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్ ఆరెంద ప్రభుత్వ పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ - పోషణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెచ్ఎం నర సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలకి చెందిన 55 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని, వివిధ రకాల పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఆయా ఆహార పదార్థాల్లో ఉండే పోషక విలువలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విద్యార్థులే స్వయంగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థులు నిత్యం పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. చిన్నప్పటి నుంచే పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, దీని ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెరుగుతాయని అన్నారు. స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను ఆహారంలో భాగంగా చేసుకుంటే తక్కువ ఖర్చుతో పోషణ మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు కూడా పిల్లల పోషణపై అవగాహన కలిగించడమే లక్ష్యమని నరసింహారావు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము తయారు చేసిన ఆహార పదార్థాల వివరాలను పాఠశాల కమిటీ చైర్మన్ ప్రేమలతకు, అలాగే తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, సువార్త, పద్మజ, మమత, సి.ఆర్.పీ మల్లన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్

**మంథని డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని లద్నాపూర్, రాజాపూర్ గ్రామ ప్రజలు రక్షితమైన శుద్ధ జలాలను త్రాగాలనే సదుద్దేశంతో లగ్నాపూర్ సర్పంచ్ వనం రాంచందర్ రావు, రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్ శ్రీ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ బాలవికాస సేవా విభాగాన్ని కలిసి సంప్రదింపులు జరిపారు.

ఈ సందర్భంగా బాలవికాస బృందం రాజాపూర్ గ్రామ ప్రజలకు తమ వంతు సహాయంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. గ్రామ ప్రజలకు మరింత మేలు చేకూర్చే విధంగా బాలవికాస సంస్థ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని సర్పంచ్ భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్ శ్రీకాంత్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రాంచందర్ రావు, వార్డు సభ్యులు కాల్వ రజిత శ్రీనివాస్, కలవేన స్వరూప రమేశ్, కన్నూరి శశికుమార్, కాదాసి రమేష్, హఫీజుద్దీన్ గారు, అలాగే నాయకులు మాటేటి రవి, ఉమ్మనవేన కుమార్, ఉగ్గె ప్రశాంత్, మాటేటి శ్రీనివాస్, కన్నూరి వెంకటి, మొగిలి రేణుక, నిట్టూరి స్వరూప, గరిగంటి దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**మంథని డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం సెంటినరి కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన INTUC సీనియర్ నాయకులు మర్రి ఓదెలు దశదినకర్మ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మర్రి ఓదెలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలుసుకుని, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో Rg3 intuc వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి,మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య Alp ఫిట్ సెక్రెటరీ మండల కొమురయ్య, intuc సీనియర్ నాయకులు ఉయ్యాల కుమార్ శ్రీనివాస్ చారి,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు,sc సెల్ అధ్యక్షులు కండె పోషం,బేగంపేట్ ఉప సర్పంచ్ సందేల రేణుక కుమార్,జిల్లా యూత్ నాయకులు, గొర్రె నరేష్ యాదవ్,మట్ట రాజకుమార్,వీరగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం

- **సర్పంచులకు, ఉపసర్పంచులకు, శుభాకాంక్షలు తెలిపిన.రేగా**
- **మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**పినపాక , డిసెంబర్ 20 (డి డి 9 వార్త)**

కరకగూడెం, మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దల సమక్షంలో ఉత్సాహంగా సాగిందన్నారు. ఎన్నికల్లో ప్రజల నమ్మకాన్ని పొందుతూ విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ.. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత కొత్తగా ఎన్నికైన ప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. గెలుపు అనేది వ్యక్తిగత విజయంగా కాకుండా ప్రజా సేవకు వచ్చిన అవకాశంగా భావించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలన, సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేయాలని తెలిపారు.ప్రజలతో నిరంతరం ఐకమత్యంతో కొనసాగిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పనిచేయాలని అభ్యర్థులకు సూచించారు. సమిష్టి కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తూ, భవిష్యత్‌లో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు ..





## ప్రజలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- **పోటీ ప్రపంచంలో ఆరోగ్యమే మహాభాగ్యం**
- **విద్యార్థులు విజ్ఞానం దిశగా ఎదగాలి**

**మంథని డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**

ప్రజలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని ఆదిత్య ఆస్పత్రి మంథని ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి విశేషమైన స్పందన వచ్చింది. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ..... పోటీ ప్రపంచంలో ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. మెగా క్యాంపులు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని ఆయన సూచించారు. ఆస్పత్రి వారు ప్రజలకు వైద్య సేవల పట్ల అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పిల్లలు ఆరోగ్యం సంబంధిత అనేక విషయాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. వైద్య శిబిరానికి కృషిచేసిన ఆదిత్య హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు రాజేష్, శిరీష, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు నవీన, వైద్య సిబ్బందికి అయిన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు సతీష్, పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, పావని రెడ్డి, స్రవంతి రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక విజ్ఞానంలో ములుగు జిల్లా ముందుండాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలోని ప్రతి పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు రెండు రోజులపాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పాఠశాలను ఒక విజ్ఞాన ప్రదర్శన కేంద్రంగా తీర్చిదిద్దాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి పేర్కొన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మనకు ప్రదర్శన కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ప్రదర్శింపబడిన 278 ప్రాజెక్టులను తిలకించి విజ్ఞానాన్ని పొందిన విద్యార్థులు ఇంకా మెరుగైన ప్రదర్శనను తీర్చిదిద్ది ప్రతి పాఠశాలను శాస్త్రవేత్తల కేంద్రంగా తయారు చేయాలని విద్యార్థులందరూ భారతీయ విజ్ఞాన భాండాగారాన్ని అవగాహన చేసుకుని శాస్త్రవేత్తల ఆవిష్కరణలను పూర్తిగా అధ్యయనం చేసి భారతదేశ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. విద్యార్థులు 5 "R"s రెడ్యూస్, రీయూస్, రీసైకిల్, రీకనెక్ట్ మరియు రెన్యువబుల్ సూత్రాలను పాటిస్తూ ముందు తరాలకు వనరుల కొరత లేకుండా చూడాలని విద్యార్థులకు సూచించారు.. తదుపరి జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో ఏడు ఉపవిభాగాల నుండి జూనియర్ సీనియర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ కేటగిరిలలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 21




మంది విజేతలు మరియు ఒక్కరోజు సైన్స్ సెమినార్ కార్యక్రమంలో విజేతగా నిలిచినవారు 2026, జనవరి 7వ తారీఖున కామారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొనడానికి వెళ్తారని చెప్పారు..

**విజేతల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.**

**రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు:**

1. సుస్థిరమైన వ్యవసాయం సీనియర్ విభాగం లో డి అశ్విన్, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ బండారుపల్లి,
జూనియర్ విభాగంలో ఏ మనీష్ వీర్, పీఎం శ్రీ పసరా నాగారం,
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో వాసం నవదీప్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల కోమటిపల్లి,
2. వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు
సీనియర్ విభాగంలో టీ మనస్విక, తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్,
జూనియర్ విభాగంలో ఎస్ శ్రీజ, బ్రాహ్మణి విద్యాలయం,
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో వి వహిత్ తేజ, గౌట్ ఆశ్రమ హై స్కూల్ లక్ష్మీనాగారం
3. హరిత శక్తి (గ్రీన్ ఎనర్జీ)
సీనియర్ విభాగంలో టి ప్రమలిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగాలపల్లి,
జూనియర్ విభాగంలో డి మిన్నీ జాయ్, సాధన హై స్కూల్ ములుగు,
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో సిహెచ్ సోనీ గౌట్ ఆశ్రమ హైస్కూల్ కోమటిపల్లి
4. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు
సీనియర్ విభాగంలో శివ స్నేహిత్,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్పనపల్లి,
**జూనియర్ విభాగంలో**
సిద్ధార్థ్,
తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ ములుగు,
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో
బి శ్రీ వేణి, పీఎం శ్రీ ఆశ్రమ హై స్కూల్ గర్ల్స్ మేడారం
5. వినోదాత్మక గణిత నమూనాల తయారీ
సీనియర్ విభాగంలో
ఎం అభిరామ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్బాపూర్
జూనియర్ విభాగంలో
ఎస్ నిత్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవి పేట
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో ఎం సుధామాలిని, పీఎం శ్రీ ఆశ్రమ హై స్కూల్ గర్ల్స్ మేడారం
6. ఆరోగ్యం మరియు పరిశుభ్రత
సీనియర్ విభాగంలో పి హర్షిత, పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి
జూనియర్ విభాగంలో
ఈ భవ్య శ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల గోవిందరావుపేట
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో పి తరుణ్ ఆశ్రమ హై స్కూల్ రాయినిగూడెం
7. జల సంరక్షణ మరియు నిర్వహణ
సీనియర్ విభాగంలో
ఎస్ నవీన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ములుగు
**జూనియర్ విభాగంలో**
ఎం శరణ్య, బ్రాహ్మణి ఉన్నత పాఠశాల
ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో పి ప్రమోద, ఆశ్రమ హై స్కూల్ కొడిశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. మరియు వన్డే సెమినార్ యందు మొదటి బహుమతి డి మిన్ని జాయ్ సాధనా హై స్కూల్ ములుగు విజేతలగా నిలవడం జరిగింది. మరియు ఇన్స్పైర్ విభాగంలో సిహెచ్ అలేఖ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలంపేట మరియు కె అరుణ్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపూర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ కు ఎంపిక కావడం జరిగింది.



# బీజేపీ పార్టీలో చేరిన మల్లారం మాజీ సర్పంచ్

**మంథని డిసెంబర్ 20 (డిడి 9 వార్త) :**

మంథని పట్టణంలోని రామ్ రెడ్డి కాంప్లెక్స్ లో మల్లారం మాజీ సర్పంచ్ కాజీపేట సాంబయ్య బిజెపి పార్టీలో శనివారం చేరారు. మంథని నియోజకవర్గం లో గెలుపొందిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన. బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి, బిజెపి పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ రాజమౌళి గౌడ్, బిజెపి పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి గార్లు బిజెపి పార్టీ కండువా వేసి మాజీ సర్పంచ్ కాసిపేట సాంబయ్య ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసిపేట సాంబయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో బిజెపి పార్టీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజలకు మేలు చేకూర్చే విధంగా వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడిని అయి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి నాయకత్వంలో మంథని మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ బిజెపి పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే చెక్ డ్యాంలు పేల్చేస్తుండ్లు...

- **ప్రభుత్వం స్పందిస్తే ఇలాంటి ఘటనలు జరుగవు**
- **తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాశ్ అడవిసోమన్ పల్లి చెక్ డ్యాంను పరిశీలించిన నిజనిర్ధారణ కమిటి సభ్యులు**




**మంథని, డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**

భూగర్భజలాల పెంపుకోసం గత ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యాంలను కొంతమంది కావాలనే పేల్చి వేస్తున్నారని జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవిసోమన్ పల్లి మానేరుపై నిర్మించిన చెక్ డ్యాం కూలిపోవడంపై శనివారం నిజనిర్ధారణ కమిటి సభ్యులు పరిశీలించారు. అనంతరం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము తనుగుల చెక్ డ్యాంను సందర్శించగా బ్లాస్టింగ్ చేసినట్లు తమ నిర్ధారణలో స్పష్టమైందన్నారు. ఇక్కడి చెక్ డ్యాం సైతం బ్లాస్ట్ చేసినట్లు తమ దృష్టికి రావడంతో ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. అయితే పెద్ద ఎత్తున వరదలు వస్తే చెక్ డ్యాంలు కూలిపోతుంటాయని, మొరంచపల్లి వాగుకు పెద్ద ఎత్తున వరదలు రావడంతో గత ఏడాది రెండు చెక్‌డ్యాంలు కూలిపోయాయని, వావిలాల వద్ద వరదతో దెబ్బతిందే కానీ తనుగుల, అడవిసోమన్పల్లి చెక్ డ్యాంలు మాత్రం వరదకు కూలిపోలేదన్నారు 12 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినా కూలిపోకుండా పటిష్టంగా నిర్మించారని, తనుగుల కంటే పెద్ద చెక్ డ్యాం అని ఆయన వివరించారు. ఇంత పటిష్టంగా ఉన్న చెక్ డ్యాంలను కొంతమంది కావాలనే వరుసగా పేల్చినట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటే భయముండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. హుస్సేమియా వాగు 2024 జనవరిలో కొంతమంది బ్లాస్ట్ చేయడానికి చూసినప్పుడు స్థానికులు రెడ్యండెడ్గా పట్టుకున్నారని, పోలీస్ స్టేషన్లో ఎఫ్ఎఆర్ కూడా నమోదు చేశారని తెలిపారు. అయితే బ్లాస్టింగ్ చేసేందుకు ఉపయోగించే వస్తువులు దొరికి రెండేళ్లు అవుతున్నా ఏ చర్య తీసుకులేదని. అలాగే మేడిగడ్డ విషయంలో సాక్ష్యాత్తు ఇంజనీరు రవీందర్. మహాదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎప్పి ఆర్పై విచారణ జరుగలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సీతారామారావు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాఘవరెడ్డి, సాగునీటి శాఖ శాఖ రిటైర్డ్ సూపరిడెంట్ ఇంజనీర్ శ్రీధర్ రావు దేశ్ పాండే, తెలంగాణ ఉద్యమకారుడు మల్లోజుల విజయానంద్, సీనియర్ జర్నలిస్టులు పిట్టల రవీందర్, శంకర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి: డి.ఎస్.పి.

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 20:**

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డిఎస్పి తిరుపతిరావు అన్నారు. గార్ల మండలంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొలది, సైబర్ నేరాలు కొత్తగా కొట్టుకు వస్తున్నాయని, మొబైల్ ఓటీపీలు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, వాట్సప్ లింకులకు స్పందించవద్దని డీఎస్పీ సూచించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషను వెంటనే సంప్రదించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచాలని డి.ఎస్.పి పేర్కొన్నారు. సిఐ రవి కుమార్, ఎస్ఐ సాయికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మహబూబాబాద్ లో ఓ ప్రైవేటు పాఠశాలలో టౌన్ సీఐ మహేందర్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# భద్రాచలంలో ఘనంగా ప్రారంభమైన 'మహేష్ మెమోరియల్' ఫుట్‌బాల్ టోర్నీ

**భద్రాచలం, డిసెంబర్ 20 (డిడి9 వార్త):**

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం మూడవ స్టేట్ లెవెల్ ఇన్విటేషన్ మహేష్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను సిఆర్‌పీఎఫ్ సెకండ్ ఇన్ కమాండెంట్ ప్రీతి, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో వరలక్ష్మి పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్, పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ జకరయ్య, భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులు చలపతి, చందు, రవి, మీర, మన్మధ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ టోర్నమెంట్‌లో మొత్తం 12 జట్లు పోటీపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు వేదికగా ఈ టోర్నమెంట్ నిలవనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నమ్ముకున్న కార్యకర్తకు న్యాయం చేసిన పాయం..

- **బి సి బిడ్డకు అరుదైన గౌరవం**
- **కష్టే ఫలి కి ఉదాహరణ గాండ్ల.సురేష్**

**మణుగూరు.డిసెంబర్ 20 (డి డి 9వార్త)**

పార్టీకి కష్ట కాలంలో అండగా నిలబడి నిజాయితీగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాను" అని చెప్పి,చెప్పినట్టుగానే పార్టీని నమ్ముకుని, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కష్ట సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ వెన్నంటి నడచిన నిస్వార్థ నాయకుడు గాండ్ల. సురేష్‌కు మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సమితిసింగారం గ్రామపంచాయతీ లోని 1 వ వార్డు (జనరల్) నుండి కాంగ్రెస్ అభ్యర్థి గా బలపరచడమే కాకుండా తన గెలుపు బాధ్యతను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేసి, మంచి మెజారిటీతో గెలుపొందేలా కృషి చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారికి జన్మంతా రుణపడి ఉంటానని గాండ్ల. సురేష్ తెలిపారు. తనపై ఎంతో నమ్మకముంచి సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్ బాధ్యతలు కూడా ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. తనపై అభిమానంతో, ఎంతో నమ్మకముంచి ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు, ఎంతో మంచి మనసుతో, యువతను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో తనపై ఇంత పెద్ద బాధ్యతను ఉంచిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా పనిచేసి, ఆశ్రిత పక్షపాతం లేకుండా, అందరినీ సమానంగా భావిస్తూ మంచి పరిపాలన అందిస్తానని, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం లో,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడంలో శక్తి వంచన లేకుండా ప్రజా శ్రామికునిగా పనిచేస్తానని ఆయన తెలిపారు.







# కిలా(లే)డీలు..!

- **బంగారు దుకాణంలో చోరీ**
- **రూ. రెండున్నర లక్షల విలువైన వెండి నగలు అపహరించిన మహిళలు..**

**డిసెంబర్ 20 డిడి 9 వార్త వెంకటాపురం.**

మండల కేంద్రంలోని జై గణేష్ జూవెలర్స్ లో గుర్తుతెలియని మహిళలు శనివారం దుకాణంలోకి ప్రవేశించి వెండి నగలను అపహరించారు. దుకాణం యజమాని తన వ్యక్తిగత పనుల నిమిత్తం శనివారం ఉదయం వరంగల్ వెళ్ళాడు. షాపులో గుమస్తాను ఉంచాడు. మధ్యాహ్న సమయంలో గ్రామంలో ఏడుగురు వేరే ప్రాంతానికి చెందిన మహిళలు షాపులోకి వెండి ఆభరణాల కొనుగోలు నిమిత్తం అని వచ్చారు. ఆసమయంలో గుమస్తా ఒక్కడే ఉండగా వస్తువులను అతని కళ్ళు కప్పి ఏడుగురులో ఓ మహిళ వెండి పట్టీలు గల బాక్స్ను అపహరించింది. గుమస్తా వస్తువులను చూపిస్తున్న క్రమంలోనే అతని కళ్ళుగప్పి తన చీరలో నగలు బాక్స్ను పెట్టుకుని మెల్లగా మహిళలు ఒకరి తర్వాత ఒకరు అక్కడి నుంచి బయటికి వెళ్లిపోయారు. వారి వెళ్ళినంతరం బాక్సులను గుమస్తా పరీక్షించుకోగా ఒక బాక్స్ లేకపోవడం గమనించి యజమానికి సమాచారం అందించారు. యజమాని సీసీటీవీ ని పరిశీలించగా మహిళలు వెండి పట్టీలు బాక్సును మాయం చేసినట్లు గమనించాడు. యజమాని గ్రామంలో లేకపోవడంతో గుమస్తా స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం సాయంత్రం ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఈ సంఘటనపై దొంగలు ఎటువైపుగా వెళ్లారనే విషయంపై సీసీటీవీ లను గ్రామంలో పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసిన ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు

- **ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలతకు ఘన సన్మానం**

**మంగపేట డిసెంబర్ 20డీడీ9 వార్త**

ములుగు జిల్లా ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన కాకులమర్రి శ్రీలతను, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కలిసి కేటీఆర్ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ ఆహ్వానం మేరకు ఆయన నివాసమైన నంది నగర్‌లో ఈ భేటీ జరిగింది. ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీలో



బీఆర్ఎస్ పార్టీ 3,230 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిపై ఘన విజయం సాధించి, ఏటూరునాగారం గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగరవేసింది. ఈ విజయం రాష్ట్ర స్థాయిలోనే మేజర్ గ్రామపంచాయతీల్లో అత్యధిక మెజార్టీలలో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి దిమ్మతిరిగే మెజార్టీని ఇచ్చి చరిత్ర సృష్టించారని అభినందించారు. ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన కాకులమర్రి శ్రీలతను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచిస్తూ, ఏ అవసరం వచ్చినా తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

అలాగే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కాకులమర్రి శ్రీలతకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, రంజిత్ రెడ్డి, తాటికొండ రాజయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్, దుబ్బగూడెం గ్రామాల్లో కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే

**వాజేడు డిసెంబర్ 20 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామం మరియు దుబ్బగూడెం గ్రామాలలో ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గౌరవ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా కుష్టు నివారణ అధికారి ఆదేశాల మేరకు ఎల్‌సీడీసీ (LCDC - కుష్టు కేసుల గుర్తింపు కార్యక్రమం) నిర్వహించారు.

మారుతున్న జీవనశైలి, జీవన విధానం కారణంగా రెండు సంవత్సరాల వయస్సు నుంచి వృద్ధాప్యం వరకు ఉన్న ప్రతి వ్యక్తిని ఈ సర్వేలో భాగంగా పరీక్షించారు. నొప్పి లేకపోవడం, స్పర్శ తెలియకపోవడం, వేడి (ఉష్ణోగ్రత) అనుభూతి లేకపోవడం, అరచేతులు, అరికాళ్లు, బొటనవేలు నుంచి తలవరకు మొత్తం శరీరంపై ముదురు గోధుమ రంగులో స్పర్శ లేని మచ్చలు ఉన్నాయా లేదా అన్న అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమం ద్వారా అనుమానితులను గుర్తించడంతో పాటు ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని వైద్య సిబ్బంది ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జయంతిలాల్ మరియు తిరుపతి పాల్గొని సర్వేను విజయవంతంగా నిర్వహించారు.





# మానేరు నదిపై చెక్ డ్యామ్‌లు కట్టిన ఏకైక నాయకుడు కేసీఆర్

- చెక్ డ్యామ్‌ల నిర్మాణంలో అడుగంటి భూగర్భ జలాలు పైకి వచ్చాయి
- తెలంగాణలో వ్యవసాయం పండుగలా సాగింది అంటే దానికి కారణం చెక్ డ్యామ్, బ్యారేజీలు
- తొమ్మిదిన్నర ఏళ్లలో వలసలు లేని తెలంగాణను చేసిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- ఇసుక దోపిడి కోసం చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేయడం అమానుషం
- జల సంపదను ధ్వంసం చేస్తే తెలంగాణలో మళ్లీ వలసలు, ఆత్మహత్యలు పునరావృతమవుతాయి..
- తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాశ్



**మంథని, డిసెంబర్ 20 (డిడి 9 వార్త):**
మానేరు అనేది ఒక పెద్ద ఉప నది అని.. తెలంగాణలో పుట్టి.. తెలంగాణలో కస్తుందని.. అలాంటి మానేరు నదిపై చెక్ డ్యామ్‌లు కట్టాలని ఏ నాయకుడు ఆలోచన చేయలేదని.. చెక్ డ్యామ్‌లపై ప్రాజెక్టులు కట్టిన ఏకైక నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాశ్ అన్నారు. మంథని మండలం అడవిసోమన్‌పల్లి మానేరులో ధ్వంసమైన చెక్ డ్యామ్‌ను నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు శనివారం సందర్శించిన అనంతరం మంథని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాశ్ మాట్లాడుతూ.. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో వైస్. రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడులు తెలంగాణలోని మానేరు, గోదావరి, వాగులపై ఒక్క చెక్ డ్యామ్‌ను కూడ నిర్మించలేదని.. ఎందుకంటే మన తెలంగాణలోని నీళ్లతోనే ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి ఉపయోగించుకునే వారన్నారు. దీని ఫలితంగా మన తెలంగాణ ప్రజలకు సాగునీరు లేక, భూగర్భ జలాలు ఎండి పోయి వలసల బతుకులు, పురుగుల మందుతో ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. ముంబైయి.. దుబాయి.. బొగ్గుబాయి..అంటూ కుటుంబాన్ని వదిలి దేశం కానీ దేశానికి వలసలు వెళ్తూ నరక యాతను అనుభవించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో పని చేశారన్నారు. మానేరు నదిపై నిజాం కాలంలో అప్పర్ మానేరు.. కాంగ్రెస్ పాలనలో లోయర్ మానేరు డ్యామ్‌లు కట్టారని.. టీడీపీ కాలంలో మిడ్ మానేరుకు రూప కల్పన చేయగా సీఎంగా ఉన్న కేసీఆర్ మిడ్ మానేరు పూర్తి చేయడంతో పాటు కేవలం మానేరు నదిపైనే 22 చెక్ డ్యామ్‌లు కట్టారన్నారు. అదే విధంగా వాగులపై వందలాది చెక్ డ్యామ్‌లు నిర్మించారన్నారు. సదర్ మాట్ నుంచి అంసంపూర్తిగా ఎల్లంపల్లిని పూర్తి చేసుకోవడంతో పాటు సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ, సమ్మక్క, సీతారామ బ్యారేజీలైన ఆరు బ్యారేజీలను గోదావరిపై నిర్మించిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ నిర్మించిన బ్యారేజీలు, చెక్ డ్యామ్‌ల కారణంగా తెలంగాణలో నీటి వనరులు విపరీతంగా పెరడంతో పాటు వ్యవసాయం పండుగలా మారిందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో వలసలు లేని తెలంగాణను కేసీఆర్ రూపొందించారన్నారు. అలాంటి వ్యవసాయానికి జీవం పోసిన చెక్ డ్యామ్‌లకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోతున్నదన్నారు. కొంత మంది అక్రమార్కులను ఇసుకను దోచుకునేందుకు చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేస్తూ భవిష్యత్తులో తెలంగాణను మళ్లీ కరువు ప్రాంతంగా మార్చుతున్నారన్నారు. రైతాంగానికి ఉపయోగకరంగా ఉన్న చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేస్తుంటే ప్రభుత్వం స్పందించక పోవడం నిజంగా బాధకరన్నామన్నారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డను బ్లాస్ట్ చేసినా ఇప్పటి వరకు నిందితులను పట్టుకోలేదన్నారు. స్పేన్ మియా వాగులో కూడ బ్లాస్ట్ చేయాలని కొంత మంది ప్రయత్నించినప్పటికీ రైతులు పట్టుకున్నారన్నారు. తనుగుల చెక్ డ్యామ్‌ను క కూల్చి నెల రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకోలేదన్నారు. తాజాగా అడవిసోమన్‌పల్లి మానేరులోని చెక్ డ్యామ్‌ను ధ్వంసం చేశారన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 1800ల చెక్ డ్యామ్‌లు అవసరంగా కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 850 చెక్ డ్యామ్‌లను పూర్తి చేసిందని, మిగిలినవి కట్టాల్సి ఉండగా నిధులు లేని కారణంగా ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. నూతనంగా చెక్ డ్యామ్‌లు నిర్మించడం పక్కన పెడితే ఉన్న వాటిని కాపాడుకోకపోవడం నిజంగా బాధకరమన్నారు. చెక్ డ్యామ్‌లపై జరుగుతున్న దాడులను ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాటికి రక్షణ కల్పించడంతో పాటు ధ్వంసానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ విశ్రాంత సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీధర్‌రావు దేశ్ పాండే, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ ఉప కులపతి సీతారామారావు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాఘవరెడ్డి, ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్, జర్నలిస్టులు శంకర్, బుచ్చన్న, తెలంగాణ వికాస సమితి అధ్యక్షుడు మల్లోజుల విజయానంద్‌లు పాల్గొన్నారు.

# ముత్తారం ఎంపిడిఓ జి.లలిత సస్పెన్షన్.....

- కమాన్ పూర్ ఎంపీడీవోగా పని చేస్తున్న సమయంలో అవకతవకలు



**మంథని డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**
ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ఎం.తిరుపతి అవినీతి కారణంగా సర్వీస్ నుంచి తొలగించడం జరిగింది. ఎం తిరుపతి విచారణ సమయంలో అప్పటి కమాన్ పూర్ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన జి.లలిత కు అవినీతి డబ్బులు వాటా పంపినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి వాంగ్మూలం, ఫోన్ పే స్క్రిన్ షాట్స్ సమర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు.

పిడి హౌసింగ్ జే. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి రిపోర్ట్ అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, ఎం.తిరుపతి వాంగ్మూలం సంబంధించి జి లలిత ఎంపీడీవో పై చేసిన ఆరోపణలకు ఆధారాలు లభించాయని, పీడీ హౌసింగ్ చేపట్టిన విచారణకు ఎంపీడీవో జి లలిత నుంచి సహకారం లభించ లేదని రిపోర్ట్ సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు.

పిడి హౌసింగ్ అందించిన రిపోర్ట్ అందుబాటులో ఉన్న సాక్షాల పరిశీలన మేరకు ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి, సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ వాజేడునాగారం పాఠశాలలో పోషకాహార ఉత్సవం

**వాజేడు, డిసెంబర్ 20 (డీడీ9 వార్త):**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ వాజేడు నాగారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ఉత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషక విలువలు కలిగిన ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలను పిల్లలకు అందించడం ద్వారా వారి శారీరక ఎదుగుదలతో పాటు మానసిక నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు మాట్లాడుతూ, పిల్లల వయసుకు తగిన విధంగా పోషకాహారాన్ని అందించడం వల్ల మేధో శక్తి పెరుగుతుందని, విద్యార్థులు చురుకుగా విద్యాభ్యాసంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూనవత్ శ్రీకాంత్, భోగ్గం కుమార్ బాబు, తెల్లం రాజ్యలక్ష్మి, జర్పులా వస్య, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

- భద్రాచలంలో పోలీసుల భారీ 'కమ్యూనిటీ కనెక్ట్'
- 300 ఇళ్లలో ముమ్మర సోదాలు.. 72 వాహనాలు సీజ్
- అక్రమ మద్యం స్వాధీనం..
- నిందితులపై కేసులు నమోదు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం డిసెంబర్ 20 ( డిడి9 వార్త )**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజుపేట,జగదీశ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 66 ద్విచక్ర వాహనాలను,05 ఆటోలను,ఒక ట్రాలీను సీజ్ చేయడం జరిగింది.అంతేకాకుండా 85 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకుని,సంభంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.అనంతరం కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,కోడి పందాలు,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు తిరుపతి,స్వప్న,సతీష్, శ్యామ్,సీఆర్పిఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

10 | DD9 వార్త తెలుగు దినపత్రిక | DD9 Vaartha | ఆదివారం 21-12-2025





# రాబోయే ది బిఆర్ఎస్ ప్రభుత్వమే..

- **నూతన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..**
- **-ఆత్మీయ సమ్మేళన విజయవంతం**
- **-బి ఆర్ఎస్ పార్టీ లో  చేరినా 20 కుటుంబాలు ...**
- **మాజీ ఎమ్మెల్యే కాంతారావు .**

**పినపాక, డిసెంబర్ 20**

**(డి డి 9 వార్త) ఆర్సి..**

కరకగూడెం మండలంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాంతారావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య వారి అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తల సమక్షంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంతారావును శాలువాలతో ఘనంగా సత్కరించి,పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమ వాతావరణం ఉత్సాహంతో నిండిపోయిందన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ..బి ఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్, ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా ఎగర వేద్దాం అన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ విధానమని, మన పార్టీ చేసిన పనులు ప్రజలకు అర్థమయ్యేలా తీసుకెళ్లాలని తెలిపారు.

సన్మాన కార్యక్రమం అనంతరం నిర్వహించిన పలు గ్రామాల నుండి చేరికల కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు అధికారికంగా బి ఆర్ఎస్ పార్టీలో చేరాయి అని తెలిపారు. నూతనంగా చేరిన కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరికల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని, అందుకే ఎక్కువ మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే తమ నిర్ణయానికి కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. మనవాళ్ల ను ఇబ్బందులు పెట్టినా ఆ ధైర్యం పడకుండా ధైర్యంతో ముందుకు సాగలని తెలిపారు. ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలతో ఏమి సాధించలేరని సూచించారు.. కక్షపూరిత రాజకీయాలు చేస్తే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగా కాళికా,మండల నాయకులు,మాజీ సర్పంచులు,నూతన సర్పంచ్,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి: హెడ్మాస్టర్ నాగయ్య

**పినపాక , డిసెంబర్ 20 (డి డి 9 వార్త)**

బడి ఈడు విద్యార్థులందరికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని ఏడుల్ల బయ్యారం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరం నాగయ్య అన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్ -టీచర్స్ సమావేశం పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో  జరిగింది. పోషణ ఆహారోత్సవాన్ని ప్రధాన ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా విద్యార్థులకు రాగిజావ, వారానికి మూడు గుడ్లు, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని తెలిపారు. పిల్లలను జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు....




# మానేరు మీదుగా ఆరెంద–దామెరకుంటకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ₹203 కోట్లు మంజూరు

- **మంథని నియోజకవర్గానికి భారీ మౌలిక వసతుల ఊతం**

**మంథని, డిసెంబర్ 20 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలను గణనీయంగా మెరుగుపరచే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంథని మండలంలోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అలాగే ఆరెంద-మల్లారం-వెంకటాపూర్ నుంచి బ్రిడ్జి వరకు మరియు అటు వైపు దామెరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల వెడల్పుతో అప్రోచ్ రోడ్డు కమ్ రోడ్డుకు మొత్తం ₹203 కోట్ల నిధులను ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరు చేసినట్లు ప్రకటించారు.

ఈ మేరకు గౌరవ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నిధుల మంజూరు జరిగింది. ప్రతిపాదిత హై లెవెల్ బ్రిడ్జి 1.120 కిలోమీటర్ల పొడవు, 13 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నారు.




ఈ బ్రిడ్జి నిర్మాణంతో పెద్దపల్లి జిల్లా మంథని మండల ప్రజలకు మాత్రమే కాకుండా సమీప మండలాల ప్రజలకు కూడా భారీ ప్రయోజనం చేకూరనుంది. మంథని నుంచి కాళేశ్వరం వెళ్లే దూరం సుమారు 25 కిలోమీటర్ల వరకు తగ్గనుండగా, కాళేశ్వరం టూరిజం అభివృద్ధికి ఇది మరింత ఊతం ఇవ్వనుంది. అలాగే మహారాష్ట్రకు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాంతానికి వెళ్లేందుకు సులభ మార్గం అందుబాటులోకి రానుంది. ప్రత్యేకంగా ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, దామెరకుంట గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, వైద్య, విద్యా అవసరాలకు వేగవంతమైన చేరువ కలగనుంది. ఈ ప్రాజెక్టుతో పెద్దపల్లి జిల్లా - జయశంకర్ భూపాలపల్లి జిల్లా మధ్య కనెక్టివిటీ మరింత బలోపేతం కానుంది.మానేరు నదిపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి భారీగా ₹203 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పెద్దపల్లి జిల్లా ప్రజలు, మంథని మండల ప్రజలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు, సంబంధిత గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు



# రామగుండం లో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన...

- ప్రజా ధన వృధా... కుల్చివేతలు కమీషన్ల కోసమే
- పార్కింగ్ కాంప్లెక్స్ ను వెంటనే పూర్తి చేయాలి
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్




**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 20 (డిడి 9 వార్త):**

రామగుండం లో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని ప్రజా ధన వృధా చేస్తున్నరని కుల్చివేతలు కమీషన్ల కోసమేనని పార్కింగ్ కాంప్లెక్స్ ను వెంటనే పూర్తి చేయాలి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండేళ్ల పాలనపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విడుదల చేసిన ఛార్జ్ షీట్ లోని పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ BRS శ్రేణులతో కలిసి శనివారం గోదావరిఖని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆగిపోయిన పార్కింగ్ కాంప్లెక్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో CM గ్రాంట్ 200 కోట్ల నిధుల ద్వారా రామగుండంలోనీ ప్రతి డివిజన్ లో డ్రైనేజీలు, రోడ్ల మరమ్మతులు, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సోమారపు సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ప్రపోజల్ చేసిన పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత భూమిపూజ చేసి దాదాపు 3 కోట్లకు పైగా నిధులను పుట్టింగ్ వర్క్, పిల్లర్ వర్క్ చేయడం జరిగిందన్నారు. వ్యాపార కూడలి లక్ష్మీనగర్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రారంభించిన పార్కింగ్ కాంప్లెక్స్ ప్రస్తుత ఎమ్మెల్యే పూర్తి చేయాల్సిన బాధ్యత ఉండగా కనీసం ఎమ్మెల్యే గాని, కలెక్టర్ గాని ఆ కాంప్లెక్స్ వైపు చూసిన పాపాన పోలేదని అన్నారు. తన హయంలో TUFID ద్వారా 100 కోట్ల రూపాయలు,అమృత్ ద్వారా 250 కోట్లు, DMFT ద్వారా 54 కోట్ల రూపాయలు శాంక్షన్ అయ్యి ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోవడం జరిగిందని అవే నిధులు ఇప్పుడు విడుదల అయినా ప్రస్తుత ఎమ్మెల్యే పార్కింగ్ కాంప్లెక్స్ ను పట్టించుకోకుండా, కమిషన్ల కోసం ఉన్న లైట్లను ఊడదీసి మళ్ళీ కొత్తవి వేయడం, పాత డ్రైనేజీలను తీసి కొత్తవి వేయడం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజాధనం వృధా కాకుండా పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న పార్కింగ్ కాంప్లెక్ ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూల విజయ రెడ్డి గోపు అయులయ్య యాదవ్ కల్వచర్ల కృష్ణవేణీ జనగామ కవిత సరోజిని నూతి తిరుపతి బొడ్డపల్లి శ్రీనివాస్ నారాయణ దాసు మారుతి దొమ్మేటి వాసు పిల్లి రమేష్ నీరటి శ్రీనివాస్ ఆర్శనపల్లి శ్రీనివాస్ నిమ్మరాజుల సాగర్ యాసర్ల తిమోతి ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ జిట్టవేని ప్రశాంత్ ముదిరాజ్ మీర్ ఫయాజ్ అవునూరి వెంకటేష్ బచ్చాల రాములు చింటూ వీరాలాల్ కిరన్ జీ గుంపుల లక్ష్మి గుర్రం పద్మ రమ్య యాదవ్ సుజాత తదితరులు పాల్గొన్నారు

# ఎస్జిఎఫ్ అండర్–19 తెలంగాణ జట్టుకు వైష్ణవి రత్న ఎంపిక

- - పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి రత్న



**పినపాక, డిసెంబర్ 20 (డి డి 9 వార్త)**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు తరపున అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి రత్న తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు సంగారెడ్డి ఎస్‌జీఎఫ్ సెక్రటరీ గణపతి ఒక ప్రకటనలో తెలిపారు.

వచ్చే నెల జనవరి 1 నుంచి 5వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శివపురిలో జరగనున్న ఎస్‌జీఎఫ్ అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో వైష్ణవి తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న వైష్ణవిరత్న ఈ ఎంపికపై క్రీడా వర్గాలు, శిక్షకులు, కళాశాల అధ్యాపకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు...

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో
- వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు
- టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

**ఖమ్మం,డిసెంబరు 20,(డీడీ9 వార్త):**

జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

**త్వరలో అక్రిడిటేషన్ కార్డులు:**

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీ ఓ) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.




**ఇళ్ల స్థలాలపై స్పష్టత:**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

**సమిష్టిగా ముందుకు సాగాలి:**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మెరుగైన భవిష్యత్తు మంచి ప్రణాళికతో మాత్రమే సాధ్యం

**బోనకల్,డిసెంబర్ 20,(డీడీ 9వార్త):**

ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శనళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంచి చదువు,సరైన ప్రణాళికతో మాత్రమే విద్యార్థి జీవితంలో గొప్ప భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం కలుగుతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కే ఉమాశంకర్ అన్నారు. బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రై సంస్థ ఆధ్వర్యంలో కెరీర్ గురించి కౌన్సిలింగ్ శేషన్న నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఉమాశంకర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైన దశ అని ఈ దశలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి మాత్రమే వారి యొక్క భవిష్యత్తు నిర్మితమై ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ గ్రూపు విద్యార్థులు జీవితంలో రాణించటానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని వీటిలో ప్రముఖంగా ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో అవకాశం ఉంటుందని, బైపిసి విద్యార్థులకు మెడికల్ ఫీల్డ్ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని అదే విధంగా కామర్స్ విద్యార్థులకు అకౌంటెన్సీ రంగంలో ఆర్ట్స్ విద్యార్థు లకు వివిధ ప్రభుత్వ శాఖలలో కొలువు సాధించే విధంగా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అయితే ఈ అవకాశాల్లొంది పుచ్చుకోవాలంటే విద్యార్థులు వారికి ఉన్న టైమ్ ని సరైన దిశలో సరైన విధంగా ఉపయోగించుకొని ఒక ప్రాణాలకు ప్రకారం చదువుకుని ఆయా పరిస్థితులకు అనుగుణంగా సరైన కోర్సుని ఎంపిక చేసుకున్నట్లయితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. ప్రిన్సిపల్ నలిని శ్రీ మాట్లాడుతు విద్యార్థులు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సోషల్ మీడియా ,ఇంటర్నెట్ ను సరైన పంచి దిశలో ఉపయోగించుకున్నట్లయితే పిల్లలకు ఒక గైడ్ లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు , అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, లైబ్రరీ యన్ మోహన్, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు క్రై సంస్థ బాధ్యులు కె విజయ్ కుమార్, సురేష్, కార్తీక్, కరుణ, అరుణ నరసమ్మ, గురవమ్మ, రాణి లాల్, విద్యార్థులు పాల్గొన్నారు.






# ముత్తారం మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలో విద్యార్థినుల ప్రతిభ

**ముత్తారం, డిసెంబర్ 20 (డిడి 9 వార్త):**

ముత్తారం మండలంలోని ZPHS ముత్తారం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ పోటీలో KGBV ముత్తారం పాఠశాలకు చెందిన విద్యార్థిని వై. అక్షిత ప్రథమ స్థానం సాధించగా, పి. రేష్మ ద్వితీయ స్థానం పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గణితంలో నైపుణ్యం సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు అందుబాటులోకి వస్తాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో KGBV స్పెషల్ ఆఫీసర్ జి. స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థినుల ప్రతిభపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.



# రెక్కాడితేనే డొక్కనిండేది

- మెతుకు మింగని ఈ మేదరి బతుకులు
- ఈ సర్కారు వచ్చినా బతుకు లు సక్కబడవు
- గుడిసెల్లోనే గెడ్డిదీపాలకింద కాలం వెళ్లదీత..
- బుట్టలు, శాటలు, గంపలు అల్లి అమ్మితేనే బువ్వ..



రెక్కాడితేనె డొక్కనిండినట్టుంది,అన్నట్లుగా మా మేదరి బతుకులు ఉన్నాయంటున్నారు ములుగుజిల్లాలోని పలు మండలాల్లో ని గ్రామాల్లో మేదరి కులస్థులు నివశిస్తున్నారు, తాడ్వాయి మండలం ఐలాపురం లో ఓ మేదరి కుటుంబం ఎన్నో శతాబ్దాలుగా గుడిసె వేసుకుని ఉంటుంన్నారు, తండ్రి తల్లి ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉంటున్నారు సమీపంలోని అడవిలో ఉన్నటువంటి వెదురు (కంకవణం) తెచ్చిదానిని కత్తులతో చిన్న,చిన్న ముక్కలుగా చీల్చి వాటిని గంపలు, బుట్టలు, శాటలు ఇండ్లలో ఉపయేగ పడెవస్తువులను తయరుచేసి గ్రామాలలో విక్రయించుతారు. ఆడబ్బులతొ ఇంట్లోకి కావలసిన నిత్యవసర సరుకులు తీసుకెల్లి పూట గడుపుకుని పొట్టపోసుకుని జీవిస్తున్నారు

- ఏటూరునాగారం క్రైం, డిడి9 వార్త

## సర్కారుసాయంలేదు... ఎ బ్యాంకు రుణం రాలే..

మా మేదరోళ్లకు ఏసర్కారు సాయం లేదు,ఏర్పాటుకు రుణం, ఇవ్వలేదని వాల్లు ఆవేదన వ్యక్తం చేశారు, మా లాంటి వాల్లు జిల్లాలో, రాష్టంలో ఎంతొమంది పేదలు, నిరుపేదలు చేతులకష్టం మీదనె పూటగడుస్తుందన్నారు అడవితల్లి సల్లంగుంటె మాబతుకులు తెల్లారుతున్నాయంటున్నారు, మమ్మల్ని మా పిల్లలను ఆదుకున్న వాల్లే కంటికి కానరాలేదు మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు మానవత్వం ఉన్న ఒకడు, అనెవిధంగా సమాజం నడుస్తుంది చేతులకష్టంపైనె ఇద్దరు కుతుర్లవివాహం చేశం, ఇద్దరు కుమారులు ఉన్నతచదువులు చదివినా ఉద్యోగాలు రాలేదు బుట్టలు, తట్టలు అల్లుకుని వాటిని అమ్ముకుని కాలంవేల్లదీస్తున్నా మన్నారు

## ఇల్లులేదు, ప్రభుత్వరుణం రాదు

శతాబ్దాలు గడుస్తున్నాయి కాని ఇప్పటికి ఇళ్లు ఇచ్చిన వాల్లేకానరాలేదు, గుడిసెలోనె కాలం వెల్లదీస్తున్నాయి,చలికి వనుకుతు, ఎండకు ఎండుతు, వర్షానికి తడుస్తూ బతుకు బండిని లాగుతున్నట్లు ఆ పెద్దమనిషి, ఇద్దరు కుమారులు ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికి మా బతుకులు గాలిలో దీపాలుగానే ఉన్నాయన్నారు,

